వార్డులో సమస్యల పరిష్కారాలే మా లక్ష్యం

- మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

విశ్వంభర, సూర్యాపేట: 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 43వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.హన్మంతరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై అధికారులను దృష్టిసారించాలని సూచించారు. ప్రజలు ఇచ్చే సూచనలతో మున్సిపాలిటీ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని అన్నారు.ఈ సమావేశంలో వార్డు వాసులు, మున్సిపల్ అధికారులు, కార్మికులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రజల సమస్యలపై ఆచరణాత్మకంగా స్పందించాలని కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ సత్యరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఎండి గౌసుద్దీన్, అజీముద్దీన్, ఇంద్ల మనోజ్, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలనందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వుప్పల నరసింహారావు, దొడ్డి అశోక్ కుమార్, అధ్యాపకులు వెంకట్ రెడ్డి, కిరణ్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్ రావ్, పున్నారావు, జీవి రావు అశోక్, శ్రవణ్, పరశురాములు, ప్రసూన దేవి, నిర్మల, కవిత, రాజేశ్వరి, కరుణ, నాగమణి వాలంటీర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుల ఎన్నిక

విశ్వంభర, హనుమకొండ : హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలో మంగళవారం బండి రజినికుమార్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండి రజకుమార్ మాట్లాడుతూ రానున్న జెడ్ పి టి సి ఎంపీటీసీ ఎలక్షన్లలో టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజనీకుమార్ స్థానిక సంస్థల ఎన్నిక ఇంచార్జీ దుకూరి చంద్రమోహన్ అధ్యక్షణ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆళ్ళ పరమేశ్, కేతపాక చిన్ని ,సాంబయ్య , శ్రీధర్, బాబు, మోహన్, లాలూ నూతన సోషల్ మీడియా అధ్యక్షులు సభ్యులును ఎనుకోవడం జరింగింది మల్లారెడ్డిపల్లి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కొరవి మోహన్ రాజు ,సభ్యులు ఆళ్ళ అభిలాష్, దాసరి సుభాష్ కొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దండ్ర సాంబయ్య , భాస్కర్, కిరణ్, కిషన్, యూత్ అధ్యక్షులు వేముల వినయ్ సోషల్ మీడియా అధ్యక్షులు భారతువాజ సభ్యులు సాంబశివుడు, రవి, గణేష్, ఓంకార్ నాగరాజు, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్ ను కలిసిన రియాజ్

విశ్వంభర, చింతపల్లి : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్ ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన చింతపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ రియాజ్ పాషా అనంతరం ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలో ఉన్న మైనారిటీల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి మైనార్టీలకు ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నట్లు తెలియజేశారు.

కస్తూరిబా గాంధీ విద్యాలయంలో అడ్మిషన్లు

విశ్వంభర, గుండాల : గుండాల మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆరవ తరగతి 12 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 15 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు 87 900 23 564 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోగలరన్నారు.

చిరస్మరనీయుడు దాశరథి

విశ్వంభర, సూర్యాపేట: నా తెలంగాణ కోటి రత్నాల వీణ నినాదంతో ప్రజలలో తెలంగాణ స్ఫూర్తిని జ్వలింపజేసిన మహనీయుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు అని పూర్వ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది జె. శశిధర్ అన్నారు. మంగళ వారం దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. శ్రామికుల, అణగారిన వర్గాలకోసం నవ సమాజానికై పరితపించిన మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన నేటి సమాజానికి ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన వివేక ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మాట్లాడుతూ 1947 లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి, తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనలో, రజాకార్ల ఆరాచకాలతో ప్రజలను నానా ఇబ్బందులకు గురించేస్తున్న సమయంలో, రజాకార్లకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజా చైతన్యం కలిగించి, జైలుజీవితం గడిపిన మహనీయుడు దాశరథి అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ అచ్యుతరామశర్మ, తీగల వేణు, వివేక ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, భాషపంగు సునీల్, ధనుంజయ చారి, అశోక్ తదితరులు పాల్గొని పుష్పాంజలి గడించారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

జంగిలిగొండ రైతులకు అవగాహన సదస్సు

విశ్వంభర, మహబూబాబాద్ : మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామంలోని రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు పై అభ్యుదయ ఆయిల్ పామ్ రైతు డి. పురుషోత్తం రెడ్డి నూతన రైతులను ఉ దేశించి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చని తాను 9 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తూ 4వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 50 టన్నులు దిగుబడి పొంది 8 లక్షల పైగా ఆదాయం పొందినట్లు నూతన రైతులకు తెలిపినారు. సదరు అభ్యుదయ ఆయిల్ పామ్ రైతుకు గెలల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును చెక్కు రూపంలో అధికారులు అందించి రైతును సన్మానించారు.

ఆయిల్ పామ్ సాగు ఎందుకు:

ఆయిల్ పామ్ వలన ఎకరానికి నూనె రూపంలో రెండు వేల (2000) కిలోలు దిగుబడి వస్తుంది.

సంప్రదాయ నూనె గింజల పంటల ద్వారా ఎకరానికి 250 కిలోల నూనె రూపంలో దిగుబడి వస్తుంది.

ప్రతి మనిషి రోజుకి ఆహారంలో వంట నూనెను 25 గ్రాములు ఉపయోగిస్తారు. అలా సాలీనా ఒక మనిషికి 10 నుండి 12 కేజీల వంటనూనె అవసరం.

దేశీయంగా ఉత్పత్తి డిమాండుకు తగ్గట్టు లేదు కనుక, విదేశాల నుంచి వంట నూనెను ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి ప్రతి ఏటా దిగుమతి చేసుకుంటుంది.

కనుక వంట నూనెల ఉత్పత్తి పెంచే క్రమంలో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపై, బిందు సేద్యంపై, అంతర పంటల సాగుపై, యాజమాన్యానికి రూ. 50,000/ రూపాయలు రాయితీ ప్రోత్సాహాలు అందిస్తుంది.

వరి మొదలైన పంటల వలన ఇబ్బందులు ఆయిల్ పామ్ పంట వలన లాభాలు

అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది.

మార్కెట్ లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నవి.

వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తిన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కువ.

అలాగే బస్తాల బస్తాలు రసాయన ఎరువులు, కలుపు మందులు మరియు పురుగు మందులు ఎక్కువగా వాడతారు. ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గును.

ఆయిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన ఎలాంటి నష్టం జరగదు.

ఈ పంటకు చీడపీడల బెడద చాలతక్కువ. కోతులు, కుక్కలు మరియు దొంగల బెడద లేదు.

రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరియు గిట్టుబాటు ధర కలిగిన పంట.

ఆయిల్ పామ్ తోటలను 5 ఎకరాలకు భార్య, భర్తలు కలిసి చూసుకోవచ్చు. కూలీలు అవసరం లేదు. పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ. తద్వారా మేలైన వాతావరణం, కాలుష్య రహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం మొదలైనవి పెరుగును.

బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి. ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం, నెలనెలా స్థిరమైన ఆదాయం, ఆయిల్ పామ్ తోనే సాధ్యం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి (ఇంచార్జి) ఏ. శ్రీనివాస్, కె.వి.కె. ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. క్రాంతి కుమార్, శాస్త్రవేత్తలు బి. అశ్విని, ఎల్. సుహాసిని, మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి, గ్రామం రైతు లు దేవరం ప్రకాశ్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి షహీన, పంచాయతీ కార్యదర్శి నగేష్, ఆయిల్ ఫెడ్ మానిటరింగ్ అధికారి బి. కరుణాకర్, ఫీల్డ్ అధికారి శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు .

రజక, క్షౌర వృత్తిదారుల ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

విశ్వంభర, హైదరాబాద్ : మంగళ వారం అంబేద్కర్ సచివాలయం హైదరాబాద్ నందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన మాజీ ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రజక, నాయి బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ పథకం 25 యూనిట్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, విద్యుత్ అధికారుల ఏ రకమైన ఒత్తిడి చేయకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం సమర్పించిన వినతి పత్రంలో రాష్ట్రవ్యాప్తంగా 141 మున్సిపాలిటీలో మోడ్రన్ దోబీఘట్లు గతంలో మంజూరై ఆగిపోయిన వాటిని కూడా నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఉచిత విద్యుత్తు పథకం పొందని వృత్తిదారులు ఇంకా ఎంతో మంది ఉన్నారని వారందరికీ కూడా నూతన కనెక్షన్ ఇవ్వాలని, షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదాల గురవుతున్న వృత్తిదారులకు రూ:5లక్షల బీమా పథకం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరడం జరిగింది. వాటన్నిటికీ వారు సానుభూతి తెలిపారు.

బీజేపీలో బీసీలకు న్యాయం

విశ్వంభర, హైదరాబాద్ : బిజెపి పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చేసిన వ్యాఖ్యలపై అధినాయకత్వం స్పందించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదు దోమలగూడ లోని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఢిల్లీ లో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాజ్యాంగ 9వ షెడ్యూల్ లో చేర్చడం కుదరదు అని రామ చంద్ర రావు మాట్లాడి... రాష్ట్రంలో ఉన్న 2 కోట్ల మంది బీసీలను అవమానించారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చారు. ఇప్పుడు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వ్యతిరేకించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన రామచందర్ రావు ను పార్టీ అధ్యక్షుడిగా నియమనించి బీజేపీ తన వైఖరి స్పష్టం చేసిందన్నారు. బీజేపీ లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది... బీసీని కాదని రాష్ట్ర అధ్యక్షుడి పదవీ అగ్రకులాలకు ఇచ్చారు.పార్టీలో సీనియర్ ఆయన బీసీ ఎమ్మెల్యే రాజా సింగ్ కు కాకుండా , కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ఇచ్చారు.నేడు ఉపరాష్ట్రపతి బీసీ కావడం వల్లే ఆయన్ను బయటకు పంపించారు భవిష్యత్ లో ప్రధాని మోడీ ను కూడా తప్పించే కుట్ర జరుగుతుందన్నారు.భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బిసిల జూట పార్టీగా మారిపోయింది. రామ చందర్ రావు చేసిన వ్యాఖ్యల పై బీజేపీ అధినాయకత్వం స్పందించాలి అని డిమాండ్ చేశారు. 48 గంటల్లో బీసీల రిజర్వేషన్ల పట్ల బిజెపి పార్టీ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని వేలాది మంది బీసీలతో ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రం గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, రావులకోల్ నరేష్ ప్రజాపతి, గూడూరు భాస్కర్ మేరు, బూడిద మల్లికార్జున్ యాదవ్, పానుగంటి విజయ్, వరికుప్పల మధు, నాగరాజ్ గౌడ్, తారాకేశ్వరి, కడారివెంకటేష్ గౌడ్, పాలకూరి కిరణ్, ఇంద్రం రజక, గణం నరసింహ కూర్మ, సమతా యాదవ్, సంధ్యారాణి, దేవిక, లావణ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

కల్తీ కల్లును నిషేధించాలి

విశ్వంభర, బషీర్ బాగ్: తెలంగాణలో కల్తీ కల్లును నిషేధించాలని, బాధితులకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ నిషేధ, ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతి, పురావస్తు శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావు కు హైదరాబాద్, రవీంద్ర భారతిలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృత్వంలో ఆప్ ప్రతినిధి బృందం కలసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో కల్తీ కల్లు వినియోగం కారణంగా సంభవించిన విషాద సంఘటనలపై ప్రభుత్వం దృష్టిని పెట్టాలని, ప్రమాదకరమైన పానీయం ఫలితంగా పది మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మంది ఆసుపత్రి పాలయ్యారని గమనించడం హృదయ విదారకంగా ఉందని,. మన రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చాలా తరచుగా జరుగుతున్నాయని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో, అధికారం కలిగిన కల్లు ట్యాపింగ్ ప్లాంట్లు, లైసెన్స్ పొందిన కల్లు ట్యాపర్లు లేరని, అయినప్పటికీ స్థానిక దుకాణాలలో గణనీయమైన మొత్తంలో కల్తీ కల్లు అమ్ముడవుతోందని, నిజాయితీ లేని కాంట్రాక్టర్లు క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం, డయాజెపామ్, మిథనాల్, మెగ్నీషియం క్లోరైడ్, కృత్రిమ తీపి పదార్థాలు, యూరియా వంటి ప్రమాదకరమైన రసాయనాలను కలిపి వంద లీటర్ల అసలు కల్లు తో 1000 లీటర్ల కల్తీ కల్లు తయారు చేస్తున్నారని, దీని ఫలితంగా వేలాది లీటర్ల విషపూరిత కల్తీ కల్లు మార్కెట్‌ను ముంచెత్తుతూ పేద ప్రజల ప్రాణాలు బలి గొంటున్నాయని, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం జంట నగరాల్లో కల్లు అమ్మకాలను నిషేధించి, ఈత, తాటి చెట్ల దగ్గర మాత్రమే అమ్మకాలను అనుమతించాలని నిర్ణయం తీసుకుందని అయన గుర్తు చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఈ నిషేధాన్ని ఎత్తివేయడం వలన కల్తీ కల్లు అమ్మకాలను పెట్టుబడిగా పెట్టే మద్యం మాఫియా ఆవిర్భావానికి దారితీసిందని తెలిపారు. కల్తీ కల్లు అమ్మకాలను నిషేదించాలని, ఈ దారుణమైన సంఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలని, మరణించిన వారి కుటుంబాలకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కల్తీ కల్లు తాగడం వల్ల కలిగే ప్రభావాలతో బాధపడుతున్న బాధితులకు 5 లక్షల సహాయం, కనీస ఆరోగ్య సహాయం అందించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు ఎంఏ. మజీద్, నర్సింగ్ యమునా గౌడ్, విజయ్ మల్లంగి, డా. లక్ష్మ నాయుడు, దర్శనం రమేష్, అజీమ్ బేగ్, స్వర్ణ సుబ్బారావు, క్కుతాబుద్దీన్, డా. అన్సారీ, అడ్డంకి రవీందర్, డా.పరుచూరి నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన కానుగుల రవి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 2002-03 ఎస్ఎస్సీ క్లాస్మేట్స్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతుగా రూ. 12వేల రూపాయలు ఆర్థిక సాయమందించి కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు.

- విశ్వంభర, సిద్దిపేట

లులు ఫారెక్స్, లులు ఫిన్సర్వ్ అర్జెంటీనా ఫుట్ బాల్

అసోషియేషన్‌తో భాగస్వామ్యం

విశ్వంభర, బషీర్ బాగ్ : లులు ఫారెక్స్, విదేశీ మారకం, బాహ్య చెల్లింపు సేవలలో విశ్వసనీయ పేరు, బలమైన దేశవ్యాప్త ఉనికిని కలిగి ఉందనీ పేర్కొంది. లు లు ఫైన్సర్స్ అనేది చాలా వేగంగా ఎదిగే చిన్న అప్పులను ఇచ్చే సంస్థ అది ప్రాంతీయ ఫైన్ టెక్ భాగస్వామ్యం మీద సంతకం చెయ్యడం ద్వార అర్జెంటీనా ఫుట్ బాల అసోషియేష (ఏ ఎఫ్ ఏ) తో భాగస్వామ్యం అయ్యిందనీ వెల్లడించింది.ఈ స్పాన్సర్షిప్ ఒక పెద్ద ప్రపంచ ఒప్పందంలో భాగం. దీని ద్వారా 10 దేశాలలో లులు ఫైనాన్షియల్ హోల్డింగ్స్ కింద ఉన్న వివిధ సంస్థలు ఆయా ప్రాంతాలలో అధికారిక ఏ ఎఫ్ ఏ భాగస్వాములుగా మారతాయనీ పేర్కొంది. భారతదేశంలో, లులు ఫారెక్స్, లులు ఫిన్సర్వ్ కలిసి బ్రాండ్ను అధికారిక భాగస్వాములుగా ప్రాతినిధ్యం వహిస్తాయనీ వెల్లడించింది. లులు ఎక్స్ఛేంజ్, లులు మనీ వంటి ఇతర గ్రూప్ సంస్థలు జి సి సి దేశాలు, మలేషియా, ఫిలిప్పీన్స్ మరియు సింగపూర్లలో భాగస్వామ్య పాత్రను పోషిస్తాయని పేర్కొంది. భాగస్వామ్యం ముందుగా 2026 లో అధికారికంగా మొదలుపెట్టి అర్జెంటీనా వరల్డ్ కప్ లో గెలిచినా కోచ్ అయిన మరియు లులు ఫైనాన్షియల్ హోల్డింగ్ నాయకుడు, ఏ ఎఫ్ ఏ కార్యనిర్వాహకులటో కలిసి లాయోనిల్ స్కాలొని మంగళవారం దుబాయ్‌లో జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు.

కరెంటు కష్టాలు తీర్చండి

- ప్రభుత్వానికిమాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్

విశ్వంభర, పెద్ద శంకరంపేట : ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి వ్యవసాయానికి గాని గృహాలకు గాని సరైన నాణ్యమైన కరెంటు ఇవ్వడం విఫలమైందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం పెద్ద శంకరంపేట లోని ప్రధాన రహదారిపై పెద్ద శంకరంపేట మండల బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించగా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సకాలంలో వర్షాలు కురవకపోగా ఈ ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవడం వల్ల రైతుల మోటర్లు కాలిపోయి రైతులు తీరు ఆర్థిక నష్టానికి గురవుతున్నారని ఆరోపించారు. రైతులు వేసుకున్న వరి ఇతర పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు వేసిన పంటను చూసుకోవాలి కాలిపోయిన మోటార్ల రిపేర్ కు సమయం వెచ్చించాలో తెలియని దయానియస్థితిలో రైతులు ఉన్నారని ఆయన అన్నారు .గత మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు పోకుండా వ్యవసాయానికి వినియోగానికి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించామని తెలిపారు. ఈ చేతకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రజలకు రైతులకు గొ సపెడుతూ వారి ఉసురు పోసుకుంటుందని ధ్వజమెత్తారు. గతంలో తమ ప్రభుత్వం రైతుకు పెట్టుబడిగా రైతుబంధు ఇచ్చి రైతుకు అండగా నిలువగా నేటి ప్రభుత్వం రైతును అనుగదొక్కడానికి కృషి చేస్తుందని ఆరోపించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, జంగం శ్రీనివాస్ రమేష్ సురేష్ గౌడ్ దత్తు శంకర్ గౌడ్ మాణిక్య రెడ్డి సీనియర్ నాయకులు, యువకులు,కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హైటెన్షన్ వైర్ల బాధిత రైతులకు నష్ట పరిహారం పెంచాలి

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి

విశ్వంభర, కడ్తాల్ : రైతుల పొలాల గుండా విద్యుత్ స్తంభాలు,తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా 765KV బీదర్ మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. హై టెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని మంగళవారం రైతులతో కలిసి కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారికి ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలాల్లో విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటు చేస్తున్నందుకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందజేయాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు.కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుందడంతో బహిరంగ మార్కెట్ ధర గజానికి 20 నుంచి 25 వేలు పలుకుతుందని అన్నారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై టెన్షన్ స్తంభాలు మరియు విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు పరిహారం బహిరంగ మార్కెట్ ధరను అనుసరించి అందించాలని ల